# పెట్రోల్ బంకుల్లో తనిఖీలు ఏవీ?

-మీటర్ మోసాలతో ముంచుతున్న నిర్వాహకులు
-తూతూమంత్రంగా తూనికలు కొలతల శాఖ దాడులు
-సిబ్బంది ముందుగానే సమాచారాన్ని అందిస్తున్నట్లు అనుమానాలు
-మామూళ్ల మత్తులో జోగుతున్న పలువురు అసిస్టెంట్ కంట్రోలర్లు



**హైదరాబాద్, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** వాహనాలు పెరిగాయి..పెట్రో ఉత్పత్తుల వాడకమూ పెరిగింది. ప్రస్తుతం ధనిక పేద అనే తేడా లేకుండా పెట్రోల్, డీజిల్, ప్రతి ఒక్కరికీ నిత్యావసరాలుగా మారాయి.ప్రతి ఒక్కరూ ఏదోఒక వాహనం వినియోగిస్తూనే ఉనా న్నరు. వాటితో పాటు రవాణాకోసం నగర వ్యాప్తంగా అనేక రకాల వాహనాలు తిరుగతాయి. దీంతో ఇంధన వినియోగం రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతుంది. ఈక్రమంలో వినియోగదారుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న కొందరు పెట్రోల్ బంక్ డీలర్లు, బంకుల యజమానులు అక్రమాలకు పాల్పడుతూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. తూనికలు కొలతల అధికారుల లెక్కల ప్రకారం హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి పరిధిలో 500లకు పైగా పెట్రోల్ బంకులు ఉంటే అందులో హైదరాబాద్‌లో 178కాగా, రంగారెడ్డి పరిధిలో దాదాపు 330వరకు ఉంటాయి. వీటిలో చాలా వరకు బంకుల్లో ట్యాంపరింగ్ చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారన్న ఆరోపణలు ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్నాయి. అలాగే హైదరాబాద్ పరిధిలోని పెట్రోల్‌బంకుల్లో అసౌకర్యాల మధ్య నడుస్తున్నాయి. బంకుల్లో కొలమానాలు లేని పరిస్థితి కనిపిస్తుంది. పెట్రోల్ డీజిల్ పోయించుకునేటప్పుడు వినియోగదారుడికి కల్తీ జరిగినట్లు అనుమానం వచ్చినా, తక్కువ కొట్టినట్లు అనిపించినా చెక్ చేసుకునేందుకు ప్రతి బంకులోనూ నిర్వాహకులు పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి. నిబంధనల ప్రకారం ఫిల్టర్ టెస్ట్ పేపర్‌ను ,డెన్సిటీ హైడ్రోమీటర్, 5లీటర్ల కొలమానం ప్రతి బంకులో అందుబాటులో ఉంచాలి. ఏవినియోగదారుడు అడిగినా నిర్వాహకులు తప్పనిసరిగా వీటిని అందజేయాలి. కానీ ఎక్కడా ఆయా పరికరాలు అందుబాటులో ఉండని పరిస్థితి ఉంది. ఒకవేళ ఎవరైనా వినియోగదారుడు తప్పనిసరిగా కావాలని అడిగితే నీకు ఇష్టమైతే పోయించుకో లేకుంటే లేదు అంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నారని వాపోతున్నారు. అరునెల క్రితం రంగారెడ్డి జిల్లా పరిధిలో 8పెట్రోల బంకుల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు 5లీటర్ల పెట్రోల్‌కు 25ఎంఎల్ తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అదే రోజు హైదరాబాద్ పరిధిలోని 10పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి కేసు నమోదు కాలేదు. దీంతో పలువురు వినియోగదారులు కేసులు నమోదు కాకపోడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ బంకుల నిర్వాహకుల సమాచారాన్ని ముందుగా చేరవేదయం వల్లే ఎలాంటి కేసులు నమోదు కాలేదని అరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు దాడులకు బయలుదేరేముందు నిర్వాహకులకు సమాచారాన్ని చేరవేయడంగానీ, క్రింది స్థాయి సిబ్బంది ద్వారా కానీ సమాచారం వెల్లడంతో బంక్‌ల నిర్వాహకులు మీటర్లను సెట్ చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఇలా అవసరమున్నపుడే దాడులు నిర్వహించి వారిని నుంచి లంచాలు వసూలు చేసుకని ఆతర్వాత చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

బంకుల్లో వెళ్లినప్పుడు వినియోగదారులు ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా గమనించాలి. వాహనాల్లో పెట్రోల్ పోయించుకునే ముందు తప్పనిసరిగా ఎన్సూర్‌పై జీరో అయిందో లేదో చూసుకోవాలి. పెట్రోల్ యంత్రంపై తూనికలు,కొలతలు శాఖ ముద్రను గమనించాలి. పెట్రోల్‌లో వైట్ పెట్రోల్, నాఫ్తా,కిరోసిన్ కలిపే అవకాశం ఉంది. అనుమానం వస్తే వెంటనే పెట్రోల్ పేపర్‌ను తీసుకుని పరిశీలించాలి. పెట్రోల్,డీజిల్‌పై అనుమానం వస్తే డెన్సిటీ హైడ్రోమీటర్ ఇవ్వకుంటే తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేయాలి. ఎలక్ట్రానిక్ మిషన్‌లో టాంపరింగ్ అయ్యే అవకాశం ఉన్నందున అనుమానం వస్తే తప్పనిసరిగా కొలమానం అడిగి తీసుకొని కొలవాలి.

# డంపింగ్ యార్డ్ తొలగించాలని నిరసన



నిరసన చేస్తున్న స్థానికులు



చెత్తను కాల్చడంతో పొగతో నిండిపోయిన ప్రదేశం

**దుండిగల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త** దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డ్ దుండిగల్ తండాలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడంతో అక్కడి వాతావరణం అంత కలుషితంగా మారిందని అక్కడి స్థానికులు సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రాంతాల నుండి రోజు వెలువడే చెత్తనంతా అక్కడ డంపు చేయడంతో చెత్త నిలువలు ఒక గుట్టలా మారిందని, రోడ్డు పక్కనే చెత్తాచెదారం పారాబోయడంతో అక్కడ విపరీతమైన దుర్గంధం ఏర్పడుతుందని అన్నారు. వర్షం పడితే చాలు అక్కడున్న చెత్త వల్ల గుంతలలో నీరు నల్లగా మారి తాము అటువైపు వెళ్లాలంటేనే ముక్కునోరు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. అక్కడ నుండి డంపింగ్ యార్డ్ తొలగిస్తే కానీ తాము స్వేచ్ఛగా బతకలేమని వాపోయారు. గత కొన్ని ఏళ్లుగా డంపింగ్ యార్డ్ నిర్వహణను గాలికి వదిలేసి తడి పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియ సైతం నిలిచిపోయిందని తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి సేకరించే చెత్త నిలవలను అక్కడే పేరుకుపోయిన చెత్త గుట్టలపైనే డంపింగ్ చేస్తూ వస్తున్నారని, దీంతో చెత్తను వేరు చేయడానికి నిర్మించిన షెడ్డు వద్దకు వెళ్లడానికి కూడా దారి లేకుండా వ్యర్థాలతో నిండిపోయిందని తెలిపారు. ప్రతిరోజు ట్రాక్టర్, టాటా ఏస్ ద్వారా పారిశుద్ధ సిబ్బంది తీసుకువచ్చే చెత్తను అలాగే పోస్తూ వెళ్లడంతో దీంతో దుండిగల్ తండాలోని డంపింగ్ యార్డ్ చెత్త నిల్వలతో అస్తవ్యస్తంగా తయారై దుర్గంధం వెదజలుతుందని అన్నారు. రెండు ఎకరాలలో ఉన్న చెత్త నిల్వలతో నిండిపోవడంతో, చివరకు రోడ్లపైనే చెత్తను పారబోసి నిప్పు అంటీస్తున్నారని దింతో అక్కడ నుండి వచ్చే పొగ మొత్తం తాండలో ప్రవేశించి దానివల్ల అక్కడున్న జనాలకి శ్వాసకోశ వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే డంపింగ్ యార్డ్‌ను ఇక్కడ నివసిస్తున్న జనవాసాల నుండి దూరంగా తరలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాండ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో రౌడీ షీటర్ దారుణ హత్య

**చార్మినార్ ఏప్రిల్14,ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో ఓ రౌడీషీటర్ దారుణ హత్యకు గురైన సంఘటన రైన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..ఫలక్ నుమా ప్రాంతానికి చెందిన మహమ్మద్ మసుయుద్దీన్ (30 ఫలక్ నుమా పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్.ఈనెల 17వ తేదీన మసియుదిన్ కు వివాహం జజగ వలసి ఉంది. ఆదివారం రాత్రి గుర్తు తెలియని కొంత మంది వ్యక్తులు కలిసి డబీర్ పుర లో మసియుదీన్ ను కత్తుల తో పొడిచి హత్య చేశారు.ఈ కేసును రైన్ బజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## చంచల్‌గూడ జైలు విజిటర్స్ లాంజ్‌లోకి సెల్‌ఫోన్

**-సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఖైదీ వీడియో**

**సైదాబాద్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** చంచల్‌గూడ జైలులో ఉన్న ఒక ఖైదీ ములాఖత్‌లో విజటర్స్‌తో ఫోన్‌లో మాట్లాడుతుండగా ములాఖత్‌కు వచ్చిన వారు తీసిన వీడియా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జైలు నిబంధనల ప్రకారం ఖైదీలను కలవడానికి వచ్చే వారు ములాఖత్‌కు గదిలోకి వెళ్లేటప్పుడు ఎట్టి పరిస్థితిలో వారి వెంట ఫోన్స్‌ను అనుమతించరు. ఫోన్స్‌ను జైలు బయట ఉండే తమ వారికి గాని, లేదా జైలు సిబ్బంది వద్ద డిపాజిట్ చేసి వెళ్లాల్సి ఉంటుంది. అయితే ములాఖత్‌కు వెళ్లిన వారు జైలులోని ఖైదీ తమతో ఫోన్‌లో మాట్లాడుతుండగా ఏకంగా సెల్‌ఫోన్‌లో వీడియో తీయడం కలకలం సృష్టిస్తోంది. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో చంచల్‌గూడ జైలులోని భద్రత అంశం ప్రశ్నార్థకంగా మారింది. విజిటర్స్ తమ వెంట ఫోన్ తీసుకువెళ్తుంటే జైలు సిబ్బంది ఎవరు అడ్డుకోలేదా, కనీసం లోపల ఏకంగా సెల్‌ఫోన్‌తో వీడియో తీస్తుంటే అక్కడ ఉన్న సిబ్బంది ఎవరు గమనించలేదా అన్న అంశం ప్రశ్నార్థకంగా మారింది. ఫోన్‌లో మాట్లాడుతూ సదరు ఖైదీ జైలు నిబంధనలకు విరుద్ధంగా చేతితో సిగ్నల్స్ చేసినట్లుగా వీడియోలో వైరల్ అవుతుంది. కాగా ఈ సంఘటన శనివారం జరిగినట్లుగా తెలుస్తుంది.

## కుస్తీ పోటీలకు ఆదరణ తగ్గలేదు : తలసాని

**హైదరాబాద్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** అధునికి క్రీడలు ఎన్ని పుట్టుకొచ్చినప్పటికి కుస్తీ (రెజ్లింగ్) పోటీలకు మాత్రం ఆదరణ తగ్గలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. మూడు రోజులుగా ఎల్‌బి స్టేడియంలో జరుగుతున్న 3వ మహావీర్ తెలంగాణ కేసరి కుస్తీ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై టైటల్ విన్నర్‌కు మొదటి విజేతగా నిలిచిన ముస్తఫా బిన్ ఆలీ, రెండోవ విజేతగా నిలిచినా సాయికిరణ్, కేవల్ యాదవ్‌లకు బహుమతులతో పాటు ప్రైజ్ మనీని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ ఐదు వేల సంవత్సరాల నుంచి ఈ క్రీడా కొనసాగుతున్నదని చెప్పారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ క్రీడల్లో 30 రాష్ట్రాలకు చెందిన 440 మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిసి సంఘం నాయకులు చిన్న శ్రీశైలంయాదవ్, నవీన్ యాదవ్, ముఠా జయసింహా, నిర్వహికులు మెట్టు శివ తదితరులు పాల్గొన్నారు.




విజేతలకు ప్రైజ్ మనీని ప్రదానం చేస్తున్న శ్రీనివాస్‌యాదవ్, కవిత, గోపాల్ తదితరులు

## అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు కంగారు పడొద్దు

**-బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**




పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**జీడిమెట్ల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త** కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్‌ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు అగ్నిమాపక శాఖకు పూర్తి సమాచారం అందించాలని, సమాచార అందించడంలో ప్రజలు కంగారు పడకుండా బాధితులకు సహాయం చేసే విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ వి.శేఖర్ రెడ్డి, ఫైర్ శాఖ సిబ్బంది డి.కరుణాకర్, డి. వీరోజీ, వి.కృష్ణ, డి.సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్త



# నగరంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

ఎన్‌టిఆర్ గార్డెన్ వద్ద ఉన్న 125 అడుగుల భారతరత్న అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలు



భారతరత్న మరియు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బ్యాండ్ అంబెద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



భారతరత్న మరియు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బ్యాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మంద కృష్ణ

## అవధాన చరిత్రలో అపురూపం ఘట్టం వెంకటరమణ శతావధానం

**-విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాదరావు**



అవధాని డా. వెంకటరమణ పట్వర్ధన్ దంపతులను ఘనంగా సత్కరిస్తున్న జస్టిస్ దుర్గాప్రసాదరావు, శివారెడ్డి, నిత్యానందరావు, దత్తాత్రేయశర్మ, అనంతకృష్ణ తదితర అతిథులు

**నాంపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండు వేసవిలో పన్నీటి జల్లులా భాగ్యనగరంలోని తెలుగు విశ్వవిద్యాలయంలో 3రోజులుపాటు నిర్విఘ్నంగా సాగి విజయవంతమైన శతావధాన షడానన, పూర్ణచంద్ర డా. మారేపల్లి వెంకటరమణ పట్వర్ధన్ సంపూర్ణ శతావధానం అవధాన చరిత్రలో అపురూపంగా నిలిచిపోతుందని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్ అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం, ప్రజ-పద్యం, అవధాన విద్యావికాస పరిషత్తు సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరుగుతున్న సంపూర్ణ శతావధానం సోమవారం సాయంత్రం విజయవంతమై కన్నులపండువగా విజయోత్సవం జరిగింది. 3రోజులపాటు 108మంది ప్రాశ్నికులు సంధించిన సమస్య, దత్తపది, వర్ణన, న్యస్తాక్షరి, నిషిద్ధాక్షరి, ఆశువు అంశాల ప్రశ్నలకు అవధాని వెంకటరమణ ధీటుగా, హృద్యంగా పద్యాలను అప్పజెప్పి అవధాని 75 పద్యాలను ధారణచేసి సాహితీ రసజ్ఞులను అబ్బురపరిచి, మహదానందపరిచి సంపూర్ణ శతావధానాన్ని అద్వితీయం, విజయవంతంగా ముగించారు. ఎంతో రసరమ్యంగా పద్యాలు చెప్పి శతావధానం అద్భుతం పూర్తి చేసిన పట్వర్ధన్‌ను కవులు, పండితులు, అతిథులు ప్రశంసించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ యు.దుర్గాప్రసాద్ సభాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు, గీతామూర్తి, ఆచార్య కోట్ల హనుమంతరావు, వనం జ్వాలా నరసింహారావు, ఎం.దత్తాత్రేయశర్మ, నారుమంచి వెంకట అనంతకృష్ణ, ఎ. మురళి, ఎం.వెంకటరమణశర్మ, మూర్తి తదితరులతో కలిసి శతావధాని వెంకటరమణ పట్వర్ధన్‌ను దుశ్శాలువా, గజమాల, పట్టువస్త్రాలు, జ్ఞాపిక, పారితోషికంతో ఘనంగా సన్మానించి ఎంతగానో అభినందించారు. శతావధాన దుష్యమణి బిరుదులో అశేష ఆహుతుల హర్షధ్వానాల మధ్య బిరుదుపత్రంతో సన్మానించారు.

## అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ముందుకు సాగాలి : కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని, కమిషనర్ ఇలంబర్తి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఆయన చూపిన మార్గం అందరికీ ప్రేరణగా నిలవాలని, సమానత్వం, పారదర్శకత సేవా మనోభావంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, రఘు ప్రసాద్, వేణుగోపాల్, యాదగిరి రావు, సిఈ రత్నాకర్, ఏఎంసి జీవన్ కుమార్, తదితరులు పాల్గొని డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పాంజలితోనివాళ్లు అర్పించారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లులర్పిస్తున్న కమిషనర్ ఇలంబర్తి

## అగ్నిమాపక నివారణ పోస్టర్ ఆవిష్కరణ

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని కూకట్‌పల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ టీ. జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిమాపక నివారణపై అవగాహన కల్పించే పోస్టర్లను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎస్‌ఎఫ్‌ఓ కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎస్‌ఎఫ్‌ఓ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబయి డాకులో జరిగిన భారీ అగ్ని ప్రమాదం జ్ఞాపకార్థంగా అగ్నిమాపక దినోత్సవం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అగ్నిమాపక చర్యలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోస్టర్లను కూకట్‌పల్లి ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ లక్కిరెడ్డి, ఫైర్‌మెన్ ఎం.డి. చాంద్‌బాషా, ఫైర్‌మెన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన పనికి డబ్బు చెల్లించలేదని.. అరుంధతి ఆస్పత్రి యాజమాన్యంపై కేసు

**పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

తాము చేసిన పనికి డబ్బులుచెల్లించడం లేదని అరుంధతి ఆస్పత్రి యాజమాన్యంపై బాధితులు పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పేట్ బషీరాబాద్ సీఐ తెలిపిన వివరాలు ప్రకారం కుత్బుల్లాపూర్ షార్ట్ లైట్ ఆపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న ఎంఎస్ విజన్ ప్రాపర్టీ మేనేజింగ్ సర్వీస్ నిర్వాహకులు ఏసు బాబు 2022లో దుండిగల్ గండిమైసమ్మలోని అరుందతి ఆస్పత్రిలో హౌస్ కీపింగ్ పని చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే, చేసిన పనికి డబ్బులు చెల్లిస్తూ వచ్చిన ఆసుపత్రి యాజమాన్యం ఇటీవల బిల్లులు బకాయి పెట్టడం ప్రారంభించింది. మొత్తం రూ.50 లక్షలు ఎంఎస్ విజన్ ప్రాపర్టీ నిర్వాహకులకు చెల్లించాల్సి ఉండగా, అందులో రూ.30 లక్షలను ఆసుపత్రి యాజమాన్యం చెల్లించింది. మిగతా డబ్బులు తర్వాత చెల్లిస్తామని చెప్పి చెల్లించకుండా వాయిదాలు వేస్తోంది. దీంతో విసుగు చెందిన ఎంఎస్ విజన్ ప్రాపర్టీ నిర్వాహకులు ఏసు బాబు, పేట్బషీ రాబాద్ పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు అరుంధతి ఆస్పత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రజావసరాలు మేరకు అభివృద్ధి : కార్పొరేటర్ జితేందర్‌నాథ్



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

**అల్వాల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** ప్రజావసరాలు మేరకు అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళుతున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని సాయిరెడ్డి కాలనీలో 25లక్షలు వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పునరుద్దరణ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. సంవత్సరాలు కాలంగా కాలనీ వాసులు డ్రైనేజీ ఓవర్‌ఫ్లోకు సంబంధించిన సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. అత్యవసర పనులులో బాగంగా జోనల్ స్థాయిలో నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కాలనీ వాసులు అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సంపత్ యాదవ్, నాగేశ్వరరావు, రాజసింహారెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్‌లో గ్రంధాలయం ప్రారంభం



గోపినగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో గ్రంధాలయాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్,ప్రొఫెసర్ పసునూరి రవీందర్ తదితరులు

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

అణగారిన వర్గాలను అభ్యున్నతి వైపుకు నడిపించిన దార్శనికుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భరతమాత శిగలో వెలుగురేఖయై నిలిచారని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్‌లోని గోపినగర్ దర్గా వద్ద రాగం సుజాత నాగేందర్ దంపతుల సొంత నిధులతో నిర్మించిన గోపినగర్ అంబేద్కర్ భవన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంధాయాలన్ని ప్రొఫెసర్ పసునూరి రవీందర్‌తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద,బడుగు,బలహీన వర్గాలు అన్నిరంగాలలో ఎదుగుతూ ఉన్నతస్థాయికి చేరుకుంటున్నారంటే అది అంబేద్కర్ కృషి ఫలితమేనన్నారు. సాంఘిక దురాచారాలు, అసమానతలను దూరం చేస్తూ ప్రతి పౌరుడు సమానత్వం, సౌభాతృత్వంతో జీవించాలనే లక్ష్యంతో భారతరాజ్యాంగాన్ని సృషించిన సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులన్నారు. అంబేద్కర్ ఒక జాతికో, ఒక కులానికో, వర్గానికో చెందిన వ్యక్తి కాదని, అన్ని వర్గాల ఆరాధ్యదైవమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుల్‌మోహర్ పార్క్ కాలనీ అధ్యక్షులు ఖాసీం,మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, రవీందర్ గౌడ్, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ భరత్,యాదాగౌడ్, పద్మారావు,నరసింహా,సత్యనారాయణ, ముసలయ్య, రాజా,రమేశ్; దస్తగిరి, పెంటయ్య, బాలనాయక్, దేవిప్రసాద్,నర్సింలు, ప్రవీణ్, అబ్రహాం,గండయ్య, జగదీశ్,యేసు,రజాక్, ఖాజా,బాబన్న, రియాజ్,అజాజ్,వెంకటేశ్, రాందాస్, అబ్దుల్‌ఘని,స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హరిజన సేవక్ మండలి ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

**జియాగూడ,ఏప్రిల్ 14ప్రభాతవార్త:** భారత రాజ్యాంగపు ఆర్టికల్ 17 ద్వారా సమాజంలో గల అన్ని రూపాల వివక్షను,అంటరానితనాన్ని రూపుమాపాలని భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పోరాడినట్లు చుడీబజార్ హరిజన సేవక్ మండి అధ్యక్షులు మిద్దెకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఎం.ధర్మేందర్‌లు పేర్కొన్నారు. అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకుని చుడీబజార్ హరిజన సేవక్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకే కాకుండా మానవహక్కులకు,దేశ సమగ్రత,సమైక్యతను కాపాడిన గొప్ప వ్యక్తిఅనా న్నరు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తదితరులు



కంటోన్మెంట్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు



చింతల్ బస్తీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు



కంటోన్మెంట్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ తదితరులు



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని వై జంక్షన్ వద్ద దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ ,తదితరులు



బాలనగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న కొరడాల నరేష్



శ్రీసాయినగర్లో డాక్టర్ అంబెడ్కర్, జ్యోతిరావ్ పూలె, బాబూ జగజీవన్ రామ్ విగ్రహాలకు భారాస నాయకులు పూలమాలలతో నివాళులార్పించారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బైరి ప్రశాంత్ గౌడ్



పురానాపూల్ ఎస్.వి.నగర్ బస్తీలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పిస్తున్న సదానంద్,పి.శ్యామ్,పి.నాగేష్,బద్రి,మంచ్ ప్రతినిధులు గురుచరణ్,శివచరణ్,ప్రబాకర్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



కోఠి ప్రభుత్వ ఇఎన్‌టి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న ఇఎన్‌టి సూపరిండెంటెంట్ డాక్టర్ ఆనందచార్య,తదితరులు



సీతాఫల్‌మండిలో అంబేర్కర్‌కు నివాళులు అర్పిస్తున్న మేకల సారంగపాణి తదితరులు



బౌద్ధనగర్‌లో నివాళులర్పిస్తున్న సాయిప్రసాద్ గౌడ్ తదితరులు



పాతబస్తీ నంది ముస్లాయిగూడలో డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న బహదూర్ పుర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పులిపాటి రాహుల్.కాంగ్రెస్ నాయకులు కన్నయ్య లాల్.ముజాహిద్ హుస్సేన్.కృష్ణ.సుధాకర్



బీజేపీ నగర కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్ తదితరులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న పిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ జ్యోతి యాదగిరిగౌడ్ తదితరులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘ జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్ తదితరులు



గాంధీనగర్‌లోని వైజంక్షన్ వద్ద ఇ.సాయి ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సభలో ఎమ్మెల్యే ముఠాగోపాల్



అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేస్తున్న దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ



బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో జరిగిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితరుల దృశ్యం



నార్సింగిలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మాజీ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్ తదితరులు



మణికొండలో అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్న ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తదితరులు.



బల్కంపేటలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న మాజీ కార్పోరేటర్ శేషుకుమారి తదితరులు



సనత్ నగర్ డివిజన్ సుభాష్ నగర్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కారో ్పరేటర్ కొలను లక్ష్మి బాల్‌రెడ్డి తదతరులు



వివేకానంద్‌నగర్ వార్డు కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.



శ్రీరామ్‌నగర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ శాసనసభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి.



అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్



చందానగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న జగదీశ్వర్‌గౌడ్



అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ నివాళులర్పిస్తున్న ఉపకులపతి అల్దాస్ జానయ్య,పలువురు ప్రొఫెసర్లు



హైదరాబాద్ కలెక్టరేట్ లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# వాడవాడలా అంబేద్కర్ జయంతి...ఘన నివాళులు

## బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి

**-టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖి**

**హైదరాబాద్, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో ఘనంగా నిర్వహించారు. సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ, డా. భీంరావ్ రాంజీ అంబేద్కర్ గారు ప్రపంచ మేధావి అని, భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ మంత్రిగా, స్వాతంత్రోద్యమ వీరుడిగా మన దేశంలో సమ సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్ సాయి బాబా, నంద



అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న సిఎండీ ముషారఫ్ ఫరూఖీ

కుమార్,చీఫ్ ఇంజినీర్లు బాల స్వామి, ఆనంద్, ప్రభాకర్,జాయింట్ సెక్రటరీ మజిదుల్లా ఖాన్, నారాయణ తదితర అధికారులు పాల్గొని ఘన నివాళి అర్పించారు.

## స్వేచ్ఛా వాయువులకు కారణం రాజ్యాంగమే

**అల్వాల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** దేశంలో స్వేచ్ఛా వాయువులకు కారణం రాజ్యాంగమే అని పేర్కొన్నారు. అల్వాల్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు వాడ వాడలా జరిగాయి. రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల ఆద్వర్యంలో వెంకటాపురం చౌరస్తా వద్ద జరిగిన ఉత్సవానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు విచ్చేశారు. రాజ్యాంగ నిర్మాతకు దేశ ప్రజలు జీవితాంతం రుణ పడి ఉంటారని పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని కులాలు, మతాలకు సముచితన న్యాయం జరిగే విధంగా మహనుభావుడు రాజ్యాంగాన్ని పొందుపరిచారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనే దేశాలు ఒక దిక్చూచిగా తీసుకున్నాయని తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అంబేద్కర్ సేవలను కొనియాడారు. రాజ్యాంగానికి అన్ని వర్గాలు కట్టుబడి ఉండాలని



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

ఆయన కోరారు. కులాంతర వివాహాలు చేసుకున్న పలువురు జంటలకు 50 వేలు నుంచి 1.50వేలు రూపాయలు ఎమ్మెల్యే, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిలు అందించారు. అనంతరం సమావేశంలో పలువురికి దళితరత్న పురస్కారాలు అందించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం
### -మందడి విజయసింహారెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందడి విజయసింహారెడ్డి, చిట్టింపల్లి కిరణ్ కుమార్, బొట్టు శ్రీనివాస్, బద్దం సురేందర్ రెడ్డి తదితరులు

**మలక్ పేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శంగా నిలుస్తారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందడి విజయసింహారెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని దిల్ షుక్ నగర్ మారుతి మందిర్ కమిటీ సభ్యులు చిట్టింపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముసారాం బాగ్ లో ని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బొట్టు శ్రీనివాస్, బద్దం సురేందర్ రెడ్డి, శ్యామ్ రావు, సాయి ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి
### -రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, కురెళ్ల మహేష్ కుమార్ తదితరులు

**మలక్ పేట ,ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ముసారాంబాగ్ లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా కురెళ్ల మహేష్ కుమార్ తో కలిసి ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేసారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈర్ల ప్రసాద్, గ్యార సతీష్, నిమ్మల సతీష్, కూరెళ్ళ ఉదయ్ కుమార్, ఊదరి ఉదయ్, యోగేష్, శ్రీలత, దివ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

### దేశరక్షణ, ధర్మం కోసం బిజెపి పనిచేస్తుంది : రాణిరుద్రమ్మ



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న రాణిరుద్రమ్మ, శ్రీనివాస్ రెడ్డి, సుమన్‌గౌడ్

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** హిందూ ధర్మం భారతదేశ రక్షణ కోసమే బిజెపి పని చేస్తుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జోర్రిగల శ్రీకాంత్ పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మాజీ ప్రధానమంత్రి భారతరత్న వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు, బిజెపి ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా బిజెపి కౌన్సిల్ సభ్యుడు నాయకుడు బత్తుల సుమన్‌గౌడ్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ న్యూదిల్‌సుఖ్‌నగర్ కమిటీహాల్ సిస్టం బోల్డ్ ఆఫీస్ వద్ద బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు వన్‌పల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి రాణిరుద్రమ్మ, శ్రీకాంత్, ఎస్సీ మోర్చా సెల్ కన్వీనర్ కృష్ణప్రకాష్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభ్యున్నతి సాధిస్తుందన్నారు. వాజ్‌పాయ్ ఆశయాలు నెరవేర్చేందుకు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పర్ల శివ, మహేష, వెంకటేష్ మామ, రామ్మోహన్, సత్యం, నీరంకి రవి, వెంకటరమణ, విష్ణు, మహేష్, అర్జునసింగ్, జయంతి గుప్తా, భార్గవ్, చింటూ, యశోద, జానకి పాల్గొన్నారు.

### వక్స్ బిల్లును వెనక్కి తీసుకోవాలి : మహమ్మద్

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన వర్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం నాయకుడు ఎస్.కె. మహమ్మద్ డిమాండ్ చేశారు. మలక్పేట కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎస్కె.అక్బర్ ఆదేశాల మేరకు ట్యాంక్బండ్ వద్ద జరుగుతున్న సభకు మహమ్మద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌నగర్ నుంచి పలువురు ముస్లింలు తరలి వెళ్లారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లును వెనక్కి తీసుకునే వరకు పోరాటం సాగిస్తామని అన్నారు.కార్యక్రమంలో ఫయాజ్, కరీం, రఫీక్, రషీద్, అహ్మద్, నాసిర్, అప్సర్, ఇస్మాయిల్, జహీర్, పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం : పరమేశ్వర్‌రెడ్డి



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి పలువురు పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ సత్యనగర్‌కు చెందిన పలువురు పార్టీ నేతలు సోమవారం పరమేశ్వర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుందని, సిఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న ఆరు గ్యారంటీల అమలుతో అన్ని వర్గాల వారు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సత్యనగర్‌కు చెందిన సత్యనారాయణ, సతీష్ ముదిరాజ్, విజయ్‌కుమార్, సంజీవరెడ్డి, శివకుమార్‌గుప్త, ఉప్పల రాజు, అశోక్‌కుమార్, లింగం, కరుణాకర్, రజనీకాంత్, హరినాద్, వెంకటేష్, ప్రవీణ్, విజయ్, శంకర్, బాబూలాల్ శర్మ, రాజు, లింగయ్య తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ, భాస్కర్‌రెడ్డి, అలుగుల అనిల్‌కుమార్, ఈగ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



తుర్కయంజాల్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న టేస్కాబ్ వైస్ చైర్మన్ మరియు డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ,తదితరులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్ గౌడ్, కిషన్ సింగ్ తదితరులు



ఓల్డ్ మలక్ పేటలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బాబు రాజు, బాబు శ్రీనివాస్, చౌకి రవికుమార్, బాబు సుదర్శన్ తదితరులు



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సాహెబ్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,అరవింద్ రెడ్డి,సతీష్ గౌడ్,జగ్ మోహన్,చింతల రవి తదితరులు.



డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సాహెబ్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బి.ఎన్. రెడ్డి.నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, సామ రంగారెడ్డి తదితరులు



డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సాహెబ్ నగర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ తదితరులు




ఫిర్జాదిగూడలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి దొంతిరి శంకర్ రెడ్డి, నాయకులు



ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని మోలాలి కస్తూర్బా నగర్, ఉప్పర్ గుడా లో అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి కార్పొరేటర్ పై ప్రేమ్ కుమార్ పులా మాల వేసి నివాళులర్పించారు.



అంబేద్కర్‌కు నివారళులర్పిస్తున్న పున్న గణేష్‌నేత, చిలుక ఉపేందర్‌రెడ్డి, బండి మధు



అంబేద్కర్‌కు నివారణ అర్పిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా




నాచారం అనుఫర్నిచర్ వద్ద అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజేపి శ్రేణులు



నాచారంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తదితరులు



బాలాపూర్ చౌరస్తాలో మీర్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులర్పించి ప్రసంగిస్తున్న టియుఎఫ్ఐడిసి చైర్మన్, డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి చిత్రంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, సిద్దాల దశరథ తదితరులు



అంబేద్కర్‌కు పుష్పాభిషేకం చేస్తున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బడంగ్‌పేట్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, కొలన్ శంకర్‌రెడ్డిలు



అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న బడంగ్‌పేట్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బడంగ్‌పేట్‌లో అంబేద్కర్‌కు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీనియర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి




డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, ఇతర నేతలు



ఉప్పల్ చౌరస్తాలో జరిగిన డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు



రామంతాపూర్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు



చిలుకానగర్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు



ఉప్పల్‌లో డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి, పిల్లి నాగరాజు, మల్లేష్ తదితరులు



రామంతాపూర్‌లో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ, వినోద్ ముదిరాజ్ తదితరులు



బోడుప్పల్లో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో తోటకూర వజ్రేష్ యాదవ్ , పోగుల నర్సింహ రెడ్డి, తోటకూర అజయ్ యాదవ్

# డా.బిఆర్ అంబేడ్కర్‌కు ఘన నివాళులు

## సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరం : ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి

**నాచారం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరంగా మారిందని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలోమల్లాపూర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ", సన్నబియ్యం" లబ్ధిదారుని ఇంట భోజనం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాణి ,సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.కార్యక్రమంలో కోర్డినేటర్లు సింగి రెడ్డి ధన్‌పాల్ రెడ్డి,సీత రామ్ రెడ్డి , కాలనీ డివిజన్ అధ్యక్షులు కాలేపక అంజయ్య, ,కౌశెట్టి ప్రసాద్ బొంగోని ఉమేష్



మల్లాపూర్‌లో ర్యాలీలో పాల్గొన్న నియోజక వర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తదితరులు

గౌడ్ నెమలి అనిల్,ఎస్ వి కిట్టు ,ఉదయ్ కిరణ్ విట్టల్ నాయక్ ,శ్రీనివాస్ ,సురేష్ అనిల్ గుప్తా మల్లాపూర్ ,మీర్పేట్ కాలనీ డివిజన్ ,నాచారం డివిజన్ సీనియర్ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలు సన్నబియ్యం భోజనం చేయాలన్నదే సిఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్ష

**సరూర్‌నగర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణి పేదలకు వరమని తెలంగాణ పట్టణ ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టియుడిఎఫ్ఐడిసి) చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిలు అన్నారు. బాలాపూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పథకం లబ్ధిదారురాలు బల్గూరి విజయమ్మ నివాసంలో సహపంక్తి సన్న బియ్యం భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన నర్సింహారెడ్డి, పారిజాతలు సన్నబియ్యం లబ్ధిదారురాలు విజయమ్మ కుటుంబ సభ్యులతో పాటు స్థానిక వెంకటాపూర్ మాజీ సర్పంచ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొర్ర జగన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ నేనావత్ బాలు నాయక్ తదితరులతో



సన్నబియ్యం పథకం లబ్ధిదారురాలు బల్గూరి లక్ష్మమ్మ నివాసంలో భోజనం చేస్తున్న చల్లా నర్సింహారెడ్డి, పారిజాత

కలిసి సహపంక్తి సన్నబియ్యం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం, హైదరాబాద్ మార్కెట్ కమిటీల డైరెక్టర్లు పన్నాల రాజేందర్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కొలన్ తిరుపతిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు టేకుల సుధాకర్‌రెడ్డితో పాటు పెద్దబావి మౌనిక సుదర్శన్‌రెడ్డి, వల్లపు సుభాన్ యాదవ్, సాయి ముదిరాజ్, రంజిత్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా శ్రీమానసాదేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



శ్రీ మానసాదేవి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సుహాసిని పూజలు నిర్వహించిన రాజ్‌పుత్ రజనితో పాటు పలువురు మహిళలు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ న్యూ గాయత్రీనగర్ ఫేజ్-2లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ మానసాదేవి ప్రతిష్టాపనోత్సవం కనుల పండువగా జరిగింది. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం వైదిక స్మార్త జ్యోతిష్య చండీ ఉపాసకుడు మలమంచి గురురాజ శర్మ, వైదిక వేద స్మార్త పండితుడు ఎం.శంకర శర్మలు యంత్ర ప్రతిష్టాపన, మూర్తి స్థాపన, ప్రాణప్రతిష్ట, అభిషేకం, అర్చన తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదే విధంగా త్రయాన్హిక యాగాన్ని ఘనంగా జరిపారు. శ్రీ మానసాదేవి ప్రతిష్టాపనోత్సవాల్లో రాజ్‌పుత్ రజనీతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి సుహాసిని పూజలు నిర్వహించారు.

## డిపెన్స్ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



డిపెన్స్ మద్యం బాటిల్స్ విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఉప్పల్ ఎక్సైజ్ సిఐ ఓంకార్ తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా డిపెన్స్ మద్యం బాటిల్స్ విక్రయిస్తున్న ఒక వ్యక్తిని ఉప్పల్ ఎక్సైజ్ పోలీసు లు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ సిఐ ఓంకార్ తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకానగర్ రహదారిలోని నయార పెట్రోల్ బంక్ సమీపంలో డిపెన్స్ మద్యం విక్రయిస్తున్నట్లు సమా చారం అందినట్లు తెలిపారు. దీంతో పోలీసులు తనిఖీలు చేయగా బొల్లారంకు చెందిన మాజీ సైనికోద్యోగి బి.సత్యనారాయణ (65)తో పాటు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న మల్కాజిగిరికి చెందిన పదాల రామజ్‌కుమార్ (33) పట్టుబడినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 21 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజీవ్ యువ వికాస పథకానికి 696 దరఖాస్తులు
### -బడంగ్‌పేట్ కమిషనర్ సరస్వతి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 696 దరఖాస్తులు వచ్చాయని కమీషనర్ పి.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఎస్సిలకు సంబంధం 150, ఎస్టీలకు సంబంధించి 48, బిసిలకు సంబంధించి 338, ఇబిసిలకు సంబంధించి 39, మైనారిటీలకు సంబంధించి 14, క్రిష్టియన్ మైనారిటీలకు సంబంధించి 2 దరఖాస్తులు వచ్చాయని కమీషనర్ వెల్లడించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల ద్వారా ఈ 696 దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు.